కోకనాడ శతాబ్ది ఉత్సవాల విజయవంతానికి సిద్ధం

విశాలాంధ్ర - కాకినాడ : అఖిల భారత జాతీయ కాంగ్రెస్ కోకనాడ మహాసభల శతాబ్ది ఉత్సవాలు 28న గురువారం ఎంతో చారిత్రాత్మకంగా నిలిచేలా నిర్వహించ దానికి అప్పుడే పట్టణంలో వివిధ కూడళ్ళలో హోర్డింగులు, ఫ్లెక్సీలు, బేనర్స్ ద్వారా బ్రోచర్ల పంపకం ప్రచారం చేస్తూ నిర్వాహక కమిటి నిరంతరం సమావేశమవుతూ వివిధ అంశాల కార్యక్రమాల నిర్వహణకు సబ్ కమిటీల ఏర్పాటుతో కార్యక్రమాలు కొనసాగిస్తూ, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 32 స్కూళ్లు, కాలేజీల నుండి 130 వ్యాసాలు వచ్చాయి. వకృత్వ, దేశభక్తి గేయాల పోటీలు ఈనెల 28న సమావేశం జరిగిన రోజునే సూర్యకళామందిరంలో నిర్వహిస్తారు. మహా సభలలో పోటీలలో విజేతలకు బహుమతులు ఇస్తారు. వందేళ్ళక్రితం కాకినాడలో భారత జాతీయ కాంగ్రెస్ మహాసభల గ్రంథాన్ని ఆవిష్కరిస్తారు. శతాబ్ది ఉత్సవ సభ 28వ తేదీన సాయంత్రం సూర్యకళామందిరంలో జరిగే మహాసభల్లో కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పళంరాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు, రాష్ట్ర గ్రంథాలయ సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావి శారద పాల్గొంటారు. ఈ సమావేశానికి డాక్టర్ పి. చిరంజీవినీ కుమారి అధ్యక్షత వహిస్తారు. సూర్య కళామందిరంలో 28వ తేదీన స్వాతంత్ర్యోద్యమ ఘట్టాలు, గాంధీజీపై ఫోటో ప్రదర్శన నిర్వహిస్తారు.

ఎమ్మెల్యే చంటిబాబు వైసీపీకి గుడ్ బై?

విశాలాంధ్ర - జగ్గంపేట : జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటి బాబు అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పనున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీ సీటును మాజీ మంత్రి తోట నరసింహంకు కేటాయించే యోచనలో వైసిపి ఉంది. కొత్త వారికి అవకాశం ఇస్తాము అని చంటి బాబుతో అధిష్టానం చెప్పేసింది. దీంతో చంటిబాబు, ఆయన క్యాడర్ నరసింహంకు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నారు. చంటిబాబు అధిష్టానం వద్ద ఓకే చెప్పినా, ఇక్కడ మాత్రం క్యాడర్ నిర్ణయం మేరకు నడుచు కుంటామంటున్నారు. గత మూడు రోజుల క్రితం తన స్వగృహంలో అనుచరులతో సమాలోచనలు చేశారు. అనంతరం రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే చంటి బాబు హైదరాబాద్ బయలుదేరి వెళ్ళారు. వచ్చే నెల 5,6 తేదీల్లో టిడిపిలో చేరుతారని తెలుస్తోంది. టిడిపి నేత, జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గోకవరంలో మాట్లాడుతూ వచ్చే నెలలో పార్టీలోకి భారీగా చేరికలు ఉంటాయని వెల్లడించారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : ఉప్పలగుప్తం మండలం ఉప్పలగుప్తం గ్రామపంచాయతీ గోడివారిపేటలో జిజిఎంపి నిధులు ఐదు లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను సోమవారం స్థానిక సర్పంచ్, సర్పంచుల సమైక్య అధ్యక్షులు కడిమి చిన్నవరాజు ప్రారంభించారు. దశలవారీగా మిగిలిన గ్రామాలలో ఉన్న రోడ్లు నిర్మాణానికి కృషి చేస్తానని సర్పంచ్ చిన్నవరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ తాళ్ళ లక్ష్మీనరసమ్మ రవి, వార్డు మెంబర్ గోడి ఆదిలక్ష్మి దుర్గారావు, మోటూరి సత్యంకాపు, చిక్కం బాలసుబ్రమణ్యం, నడింపల్లి సుబ్బరాజు, కటారి శివశంకర్, స్థానిక గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

46వ వారం అన్న క్యాంటీన్

విశాలాంధ్ర - జగ్గంపేట : నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ 46వ వారానికి చేరుకుంది. ప్రతి సోమవారం జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్న క్యాంటీన్‌ను టిడిపి నాయకులు సహకారంతో నిర్వహించి పేదలకు ఆహారాన్ని అందిస్తున్నారు. సోమవారం రోజున వివిధ ప్రాంతాల నుండి నియోజకవర్గ కేంద్రానికి వస్తారని వారికి ఆహారాన్ని ఉచితంగా అందించాలని టిడిపి నేత, జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గత 46 వారాల క్రితం శ్రీకారం చుట్టారు. ఆ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు కొనసాగిస్తూ పేదలకు ఆహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొత్త కొండబాబు, పోతుల మోహన్ రావు దాపర్తి సీతారామయ్య, వేములకొండ జోగారావు, చెవ్వూరి సుబ్బారావు, అక్కిన నాగేశ్వరరావు, అక్కిన ధర్మరాజు, అక్కిన శ్రీనివాసరావు, దేగల సత్తిబాబు, కింగం రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ భావనకు మనుస్మృతి విఘాతం

విశాలాంధ్ర - అమలాపురం : భారతదేశంలో జాతీయ భావనకు మనుస్మృతి ఆదినుండి అడ్డంకిగా నిలిచిందని ఆర్‌పిఐ జాతీయ కార్యదర్శి సీనియర్ న్యాయవాది డిబి లోక్ అన్నారు. ముక్తేశ్వరంలోని అంబేడ్కర్ సెంటర్‌లో మాలమహానాడు ఆధ్వర్యంలో మనుస్మృతి దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లోక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం భారతీయ సమాజం విచ్ఛిత్తికి కారణమైన మనుస్మృతి ప్రతులను దహనం చేసారు. సమానత్వం వర్ధిల్లాలని, ప్రతి మనిషికీ ఒకే విలువ గల సమాజం నిర్మాణం కావాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు అధ్యక్షుడు గిడ్ల వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు కాకర బాబ్జీ, కాశి సత్యనారాయణ, కుసుమ బహుగుణ, వస్కా శ్యాంసుందర్, బొంతు రాజేంద్ర, పరమట నాని, కాకర అశోక్, రాజేంద్ర, గిడ్ల సురేష్, తిలక్, మద్దా చంటి బాబు, మాజీ సర్పంచ్ పెట్టా పండు, వెంకటేశ్వర రావు, పి. మధు మెహర్, బి. దొర, జి. చిన్న, పి. పండు, జి. సాగర్, ఎం. సత్తిబాబు, కె. రమణ, జి. అశోక్, బి. వెంకటేమద్దా సత్యనారాయణ, న్యాయవాదులు వార లక్ష్మి నరసింహరామ్, బి. జోగేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో చీరలు, దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - సామర్లకోట : ఆంధ్ర బాప్టిస్ట్ చర్చిలో జరిగిన క్రిస్టమస్ వేడుకల్లో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్, పెద్దాపురం నియోజక వర్గ ఇంఛార్జి దవులూరి దొరబాబు పాల్గొని, క్రైస్తవ ప్రజలకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో పెద్దాపురంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున స్థానికుడను, దేవుని విశ్వాసి అయిన తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సంఘ కాపరి రేవా. బి. కిరణ్ కుమార్‌ను రాష్ట్ర కార్మిక నాయకులు దవులూరి సుబ్బారావును దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం ఆలయంలో క్రిస్మస్ వేడుకల్లో భాగంగా పేదలవృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, పెద్దాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, కౌన్సిలర్లు పిట్టా సత్యనారాయణ, పాలిక కుసుమ చంటిబాబు, కానేటి రాజేశ్వరి, బుల్లి అప్పారావు, మాజీ కౌన్సిలర్ దూది రాజబాబు, సంఘ అధ్యక్షులు బిఎస్ వందనం, కార్యదర్శి టీ .సూర్యారావు, కోశాధికారి బి. అన్నపూర్ణ, దానియల్ తదితరులు పాల్గొన్నారు.

అప్పుల ఊబిలో రాష్ట్రం

విశాలాంధ్ర - గోపాలపురం : ఆంధ్ర రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిన ఘనుడు జగన్ మోహన రెడ్డి అని జన సేన పార్టీ ఉభయగోదావరి జిల్లాల అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు అన్నారు. స్థానిక గోపాలపురంలో జన సేన నియోజకవర్గ విస్తృత సమావేశానికి వేలాదిగా తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేశారు. తొలుత పార్టీ కార్యాలయం నుండి భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ సువర్ణ రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉభయగోదావరి జిల్లాల అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన పార్టీ కూటమిగా వైకాపా పార్టీని ఓడించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో రెండు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అక్రమంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు

మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయానికి గండి

విశాలాంధ్ర - బ్యూరో కాకినాడ : స్మార్ట్ సిటీలో నిబంధనలకు విరుద్ధంగా భారీ అక్రమ కట్టడాలు చేపడుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడంలేదు. రాజకీయ నాయకుల అండదండలతో అనుమతులు లేకుండా అక్రమంగా భారీ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారు. ప్లాన్ అప్రూవల్ లేకుండా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు భవన యజమానులు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కాకినాడ స్మార్ట్ సిటీలో రెసిడెన్షియల్ కమ్ కమర్షియల్‌తో పాటు జి ప్లస్ త్రీ నిర్మాణాలు ముఖ్యంగా చర్చించుకునే అంశమని విశ్లేషణకుల మాట. పేరుకు మాత్రమే కాకినాడ స్మార్ట్ సిటీ. నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. ప్రభుత్వం నామమాత్రపు నోటీసులు ఇస్తూ కంప్లైంట్లు స్వీకరిస్తూ చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. నూతన భవన నిర్మాణం కోసం యజమాని ఆన్లైన్లో అప్లై చేసుకుని, సదరు అధికారికి దక్షిణ రూపంలో భారీ తాంబూలం అందజేస్తే చాలు నిర్మాణానికి ఆటంకాలు లేకుండా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేస్తారట. నో రూల్స్ నో పెనాల్టీస్. నిర్మాణ నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా అదుపు, అడ్డు లేకుండా అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఎటువంటి సెట్ బాక్స్,ఫైర్ సేఫ్టీ లేకుండా తగు భద్రత చర్యలు తీసుకోకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. ఆ నూతన కట్టడాల్లో పొరపాటున అగ్ని ప్రమాదం జరిగితే అంతే సంగతులు అంటున్నారు నిర్మాణరంగం నిపుణులు. ఆ బహుళ భవనాల చుట్టూ పార్కింగ్ లేకుండా భారీ కట్టడాలు చేపడుతున్నారు. కాకినాడ స్మార్ట్ సిటీలో ప్లాన్‌కు విరుద్ధంగా అదనపు అంతస్తుల నిర్మాణం, పార్కింగ్ స్థలంలో గదులు నిర్మించడం వంటి అనేక అక్రమ కట్టడాలు చాలానే బయటపడుతున్నాయి. అధికార పార్టీని అడ్డుపెట్టుకొని స్థానిక చోటా నాయకులు అక్రమ నిర్మాణాలలో తలదూర్చి ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లుగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా ఇటువంటి అక్రమ నిర్మాణాలు కాకినాడ స్మార్ట్ సిటీ తిలక్ వీధిలో, డొమెస్టిక్ అనుమతులతో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం గాంధీ నగర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా ఒక ప్రైవేట్ నర్సింగ్ కాలేజ్ అక్రమంగా అదనపు ఫ్లోర్ నిర్మాణం వంటివి ప్రధాన వార్డులలో జరగడం విశేషం. కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఇటువంటి అక్రమ కట్టడాలు కనిపించడం లేదా అంటూ ముక్కున వేలు వేసుకుంటున్నారు స్థానిక ప్రజలు.

అంతర్జాతీయ తెలుగు మహాసభలకు విచ్చేయనున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం: ఆంధ్ర సారస్వత పరిషత్ సంస్థ , చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అంధ్రమేవ జయతే! అన్న నినాదంతో తెలుగు భాషా వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసే దిశగా తేదీలు 5,6,7 జనవరి 2024 శ్రీ రాజరాజ నరేంద్రుల వారి పట్టాభిషేక మహోత్సవ సహస్రాబ్ది సందర్భంగా సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం, గైట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ తెలుగు మహా సభలకు హర్యానా గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ విచ్చేయనున్నారని పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థల అధినేత శ్రీ చైతన్యరాజులు తెలిపారు. వారిని హైదరాబాద్‌లో మహాసభల సమన్వయ కర్త శ్రీ కేశిరాజు రామప్రసాద్ ,ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా కలసి ఆహ్వానించినట్లు తెలిపారు. 6 జనవరి 2024 సాయంత్రం 6 గంటలకు జరిగే తెలుగు తోరణం సభకు వారు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రముఖులకు "రాజరాజ నరేంద్ర విశిష్ట పురస్కారాలను" ప్రదానం చేసి వారి ఆత్మీయ సందేశాన్ని ఇవ్వనున్నారని డాక్టర్ గజల్ శ్రీనివాస్ తెలిపారు.

యువత క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : యువత క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి పరుపుల సత్య ప్రభ అన్నారు. స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న సానా సతీష్ ఫౌండేషన్ క్రికెట్ పోటీలు సోమవారం ముగిసాయి. ముగింపు కార్యక్రమంలో భాగంగా ప్రత్తిపాడు నియోజవర్గ తెదేపా ఇంచార్జ్ సత్య ప్రభ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం విజేతలకు బహుమతులను సత్యప్రభ చేతుల మీదుగా అందజేశారు. పోటీలలో ఏలేశ్వరం జట్టు విజేతగా నిలవడంతో 15 వేల రూపాయలు చెక్, రన్నరప్‌గా నిలిచిన లంపకలోవ జట్టుకు ప్రత్యేక బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని పిలుపు ఇచ్చారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు యువతలో సామాజిక ఐక్యమత్యాన్ని పెంపొందిస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మూది నారాయణస్వామి, బొద్దిరెడ్డి గోపి, వైబోగుల సుబ్బారావు యాదవ్, బేల్లాని శ్రీను, రుచి రమేష్ తదితరులున్నారు.

కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించిన నానాజీ

విశాలాంధ్ర - కరప : కరప గ్రామం కొత్తపేటలో జనసేన నాయకులు యాళ్ల వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో తదేకం ఫౌండేషన్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ కేంద్రాన్ని జనసేన పార్టీ పీఏసీ సభ్యులు పంతం నానాజీ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ మహిళలు టైలరింగ్, ఎంబ్రాయిడింగ్ శిక్షణలో మంచి నైపుణ్యం సాధిస్తే మంచి ఆదాయాన్ని సంపాదించవచ్చని నానాజీ పేర్కొన్నారు. ఏ పనిలో అయినా నైపుణ్యం సాధించి అంకితభావంతో పనిచేస్తే ఆ వృత్తి జీవనాధారం అవుతుందని ఆయన తెలిపారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు భోగిరెడ్డి కొండబాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భోగిరెడ్డి గంగాధర్ గ్రామ అధ్యక్షులు పేకెట్ ప్రసాద్, సైనివరపు భవాని, పవన్ కుమార్, జిల్లెల ప్రసాద్, వెంకటరమణ, బిరుదబాబు బండారు మణికంఠ, నక్క అంజి, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ ఫోటోగ్రాఫర్‌కు అరుదైన గౌరవం

విశాలాంధ్ర - కాకినాడ : సోమవారం న్యూఢిల్లీలో వాసంశెట్టి వెంకటేష్ లైఐపీసీ హనెర్స్ అందుకున్నారు. ఇంటర్నేషనల్ ఇండియన్ ఫోటో గ్రాఫిక్ కౌన్సిల్ ద్వారా విజయవంతంగా అందుకున్నారు. న్యూ ఢిల్లీ లోని క్రియేటివ్ ఆర్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన ఎల్ఐఐపిసి వార్షిక వేడుకల్లో ప్రముఖ సినీ దర్శకుడు అశోక్ తల్వార్ ఐఐపిసి వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ఓపి శర్మ, జనరల్ సెక్రటరీ అసెమ్ శర్మ చేతుల మీదుగా సర్టిఫికేట్ అందుకున్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుక

ఆలమూరులో: ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామంలో గల షారోను ప్రార్థన మందిరంలో సంఘ కాపరి పాస్టర్ రెవరన్ ఎం.జానుబాబు ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలలో గ్రామ వైయస్సార్సీపీ నాయకులు, సర్పంచ్ కట్టా శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాంద్ర నాగమోహన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ తాడి మెహర్ ఆదిత్య రెడ్డి, దాసరి శ్రీనివాసు కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముందుగా సంఘంలో ఉన్న ప్రతి కుటుంబ సభ్యులకు క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే సంఘ పెద్దలు పాల్గొని సాధనంగా ఆహ్వానించారు. అనంతరం పాస్టర్ జాన్ బాబు క్రీస్తు జన్మదిన సందేశాన్ని వివరించగా చిన్నారులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ముఖ్యంగా చిన్నారులు ప్రదర్శించిన క్రీస్తు జననం నాటిక చూపరులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

తాళ్ళపూడిలో : యేసు క్రీస్తు జన్మించిన శుభ దినమును క్రైస్తవులు క్రిస్మస్ పండుగ గా జరుపుకోవడం ఆనవాయితీ. ఈ సంవత్సరం గతం కంటే ఉత్సాహంగా ప్రజలు క్రిస్మస్‌ను జరుపు కున్నారు. మండలం లోని అన్నదేవరపేట ఆర్.సి.ఎం చర్చి, లూథరన్ , ఇతర సంఘాల ఆధ్వర్యంలో, వేగేశ్వరపురం నూరు సంవత్సరాల నాటి లూథరన్ చర్చిలోను, స్థానిక ఆర్.సి.ఎం గోదావరి మేరీమాత ఆలయం వద్ద, పైడిమెట్టలోని మరో లూథరన్ చర్చిలో. ఇతర చర్చిల్లో ఆదివారం అర్ధరాత్రి నుండి ప్రత్యేక ప్రార్థన ల తో క్రిస్మస్ వేడుక లు ప్రారంభమయ్యా యి. సోమవారం మధ్యాహ్నం పలు చర్చి లలో ప్రార్థనలు జరిగాయి. భక్తులు, సంఘస్థు లు అధిక సంఖ్య లో హాజరయ్యారు. వేగేస్వరపురం లో ఫాథర్ పి. రాజశేఖర్ ఆధ్వర్యం లో ప్రార్థనలు జరపగా, ఆర్.సి.ఎం చర్చిలో ఫాథర్ డేవిడ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.

ముమ్మిడివరం నగర పంచాయతీలో సమ్మె అనివార్యం

విశాలాంధ్ర - అమలాపురం/ముమ్మిడివరం : ఈనెల 27తరువాత రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు కె. సత్తిబాబు సోమవారం కార్మికులతో సమావేశ మయ్యారు. ఆయన మాట్లాడుతూ మునిసిపల్ జేఏసీ రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉంచిన డిమాండ్ల పైన చర్చల ద్వారా పరిష్కరించడానికి కృషి చేస్తున్నారని అన్నారు. మునిసిపల్ ఉన్నతాధికారులు కార్మిక సంఘల జేఏసీ చర్చలు ఫలప్రదం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కాకుంటే సమ్మె అనివార్యం అవుతుందని తెలియజేసారు. ముమ్మిడివరం నగర పంచాయతీలో ఉద్యోగాల నుంచి తొలగించిన తొమ్మిది మందిని తిరిగి సర్వీసులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 9 మంది వేతనాల సమస్యను స్థానిక ఎమ్మెల్యే సతీష్ ముందు ఉంచిన తర్వాత కార్మికులను విధులనుంచి తొలగింపు జరిగింది. ఎమ్మెల్యే కార్మిక పక్షపాతి కావున ఈ సమస్య పరిష్కారం కూడా ఆయనే చేస్తారని సత్తిబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. కాని పక్షాన రాష్ట్ర అంతటా సమ్మె ముగించినా ముమ్మిడివరం నగర పంచాయతీలో సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. స్థానిక సీనియర్ సీపీఐ నాయకులు పలివేల రాంబాబు, స్థానిక నాయకులు. కాకి రాంబాబు, బుంగా కుమార్, పలివెల నాగ లక్ష్మి, భార్గవరాజు, లక్ష్మణ్, లోవరాజులు నాయకత్వం వహించారు.

సీనియర్ రాజకీయ నాయకుడు మట్టపల్లి రమేష్ మృతి

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట పట్టణానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు మట్టపల్లి రమేష్ సోమవారం అస్వస్థతతో ఆసుపత్రిలో వైద్య సహాయం పొందుతూ మృతి చెందారు. నాలుగు దశాబ్దాల కాలంగా పెద్దాపురం నియోజకవర్గంలో వివిధ రాజకీయ పార్టీల్లో పనిచేసే సామర్లకోట పట్టణంలోనే కాక నియోజకవర్గంలోనూ గుర్తింపు పొందారు. ఒకసారి కౌన్సిలర్‌గా గెలుపొంది సామర్లకోట మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడిగా పని చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఎక్కువ కాలం పనిచేసి సేవలు అందించారు. కాకినాడ పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసిన పల్లం రాజుతోనూ ఇప్పుడు రాష్ట్ర మంత్రిగా పనిచేస్తున్న బొత్స సత్యనారాయణతోనే కాకుండా రాష్ట్ర నాయకులతో సంబంధాలు కలిగి ఉండేవారు. అనంతరం ప్రజారాజ్యం సమయంలో పంతం గాంధీ మోహన్ ఎమ్మెల్యే అయ్యేందుకు రమేష్ తన వంతు కృషి చేశారు. అనంతరం జరిగిన పరిణామాలలో తెలుగుదేశం పార్టీలో చేరి తన భార్యను తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్‌గా నెగ్గించుకున్నారు. సామర్లకోట భీమేశ్వర ఆలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్గా రెండుసార్లు పనిచేశారు. అదేవిధంగా ప్రజా సమస్యలపై ఎక్కువగా దృష్టి సారించేవారు. ప్రస్తుతం వైసీపీ పార్టీలో ఉన్నారు. ఈయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మట్టపల్లి రమేష్ మృతి పట్ల వివిధ పార్టీలకు చెందిన రాష్ట్రస్థాయి నియోజకవర్గస్థాయి నాయకులు సంతాపం తెలియజేశారు.

గోకవరంలో టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభించిన జ్యోతుల నెహ్రూ

విశాలాంధ్ర-గోకవరం: గోకవరం గ్రామంలో స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదురుగా పైలా శ్రీను ఇంటి వద్ద తెలుగు దేశం పార్టీ నూతన కార్యాలయాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ.. నియోజకవర్గం మొట్టమొదటిగా గోకవరం నుంచి ఎన్నికల శంఖారావం ఈ పార్టీ కార్యాలయం ప్రారంభించడం ద్వారా మొదలయ్యిందన్నారు. రాబోవు ఎలక్షన్‌లో టిడిపి, జనసేన ప్రభుత్వం రాబోతుందని నెహ్రూ తెలిపారు. గ్రామాల్లో, పట్టణాలలో ప్రజలలో మార్పు ఎప్పుడో మొదలైందని ఇది జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలనకు నిదర్శనమని నెహ్రూ తెలిపారు. పార్టీ కోసం కార్యాల యంను సిద్ధం చేసిన పైలా శ్రీనివాస్‌ను నెహ్రూ అభినందించారు ఈ కార్యక్రమంలో మండలంలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉనికి కోసమే ముత్తా శశిధర్ ఆరోపణలు

విశాలాంధ్ర - కాకినాడ : జనసేన నాయకులు ముత్తా శశిధర్ కేవలం ఉనికి కోసమే ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డిపై అభియోగాలు మోపారని, అవన్నీ వాస్తవ దూరమని కౌడా చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి వ్యాఖ్యానించారు. స్థానిక వైసీపీ నగర కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. శశిధర్ ఇప్పుడే నిద్రలేచినట్లున్నారని, ఎమ్మెల్యే ద్వారంపూడి చేసిన అభివృద్ధి, సంక్షేమం చూసి వాస్తవాలు గ్రహించాలని హితబోధ చేశారు. తెలుగుదేశం నాయకులు ఎమ్మెల్యేపై ఎన్నో ఆరోపణలు చేసి నిరూపించలేక పోయారన్నారు. కేవలం ఉనికిని చాటుకోవడానికే ఆరోపణలు చేయవద్దని, ఆధారాలు ఉంటే బయట పెట్టాలన్నారు. కుల రాజకీయాలలో కుల ప్రస్తావన వద్దని సూచించారు. కార్యక్రమంలో మాజీ మేయర్, నగర వైసీపీ అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, మాజీ కార్పొరేటర్ నల్లబిల్లి సుజాత, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

కొవ్వూరు బైపాస్ రోడ్డులో దుర్గంధం

హోం మంత్రి ఇంటికి వెళ్లే దారిలోనే ఈ దుస్థితి

విశాలాంధ్ర-కొవ్వూరు : కొవ్వూరు బైపాస్ రోడ్డు సత్యవతి నగర్ డీఎస్పీ ఆఫీస్ పక్కన ఖాళీ స్థలంలో మురికి నీరు నిలిచిపోయి దుర్గంధభరితంగా మారిపోయింది. ఆ రోడ్డున నడవాలంటే వాసనకు శ్వాసకోశ వ్యాధులు ఉన్నవారు చాలా ఇబ్బంది పడుతున్నారు. దీనిపై మున్సిపల్ అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. నిత్యం ఈ రోడ్డుపై ఉదయాన్నే చాలామంది వాకింగ్ చేస్తుంటారు. ఇదే రోడ్లో హెూమ్ మినిస్టర్ ఇల్లు ఉండటంవల్ల మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

లూథరన్ చర్చిలో హోం మంత్రి క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-కొవ్వూరు : కొవ్వూరు టౌన్ క్రిస్టియన్ పేటలో లూథరన్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు రాష్ట్ర హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకల్లో హెూంమంత్రి భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. హెూంమంత్రి తానేటి వనిత భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశిస్తూ క్రైస్తవ పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా హెూంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ... క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు జీవనం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, పాస్టర్లు, క్రైస్తవ మత విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కొవ్వూరులో హేము మహారాజు జయంతి

విశాలాంధ్ర-కొవ్వూరు : సామాన్య వ్యాపారిగా, దేశానికి ప్రభువుగా 22 యుద్ధాలు జయించిన మహా వీరుడుగా పేరు తెచ్చుకున్న హేము మహా రాజును స్మరించు కోవటం మంచి పరిణామమని మద్దుల సత్య నారాయణ అన్నారు.. భారతీయ సంస్కృతి రక్ష సమితీ ఆధ్వర్యంలో రాధ్వరం లో హేమూ మహా రాజు జయంతి వేడుకలలో కన్వీనర్ సత్యనారాయణ మాట్లాడుతూ రాజా విక్రమాదిత్య పేరుతో ఢిల్లీ స్వతంత్ర హిందూ సామ్రాజ్య స్థాపించి తన పేరుతో బంగారు నాణెం లు వేయించిన రాజు హెము అన్నారు... ఆర్య వైశ్య కళ్యాణ మంటపం లో జరిగిన ఈ కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు. వై కే శ్రీనివాస్, వల్లూరి రవి, పి గణేష్ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు మద్దుల సోమ రాజు,కార్యదర్శి నాళం శ్రీనివాసరావు,కోశాధికారి తుమ్మలపల్లరమేష్, కొత్తమాసు వాసు,కే జి కే మోహన్ నాగుభండి గంగ రాజు,కాకి సూరి బాబు తది తరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులు

విశాలాంధ్ర - సీతానగరం: అగ్నిప్రమాదంలో బాధితులు సర్వం కోల్పోయారు. మండలంలో సింగవరం గ్రామ పంచాయితీ పరిధిలో గల నాగరత్నం కాలనీలో ఆదివారం క్రిస్మస్ పండుగ నాడు అగ్ని ప్రమాదం జరిగి దాసరి రామలక్ష్మి, దాసరి సత్యవతి కుటుంబాలు నివసిస్తున్న గడ్డి ఇళ్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాలి బూడిద అయ్యాయి. ఇన్‌చార్జి వి ఆర్ ఓ బాబురావును వివరాలు అడగగా ప్రాథమిక విచారణ ప్రకారం సుమారు 12 లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగి ఉండవచ్చు అని అన్నారు. దీనిలో బాధితుల తెలిపిన వివరాల ప్రకారం 6 కాసుల బంగారం, 20 తులాల వెండి, 5 లక్షల రూపాయలు నగదు ఇంకా గృహపకరణాలు బట్టలు, గిన్నెలు వంటి సామగ్రి పూర్తిగా కాలి పోయింది అని అన్నారు. దీనిపై స్థానిక సర్పంచ్ స్పందించి తక్షణమే 5వేల రూపాయల నగదు, 50కేజీల బియ్యం అందించారు. అలాగే ఎంపీటీసీ 5 వేలు ఆర్థిక సహాయం చేయగా జనసేన నాయకులు తోట పవన్ కుమార్ 5వేలు, 25 కేజీల బియ్యం అందించి వారికి అండగా నిలిచారు.

ఓటమి ఎరుగని నేత వాజ్‌పేయి

విశాలాంధ్ర - గోపాలపురం : రాజకీయ జీవితంలో ఓటమి ఎరుగని నాయకుడిగా గుర్తింపు పొందిన కీ.శే. భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి అడబాల రామకృష్ణ తెలిపారు. సోమవారం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 99వ జయంతి ని తెలుగుదేశం పార్టీ బిజెపి పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో పలు మంత్రి పదవులతో పాటు ప్రధానిగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప వ్యక్తి వాజ్‌పేయిఅని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గెల శ్రీనుబాబు, కొండేపాటి రత్నాజీ చౌదరి, కొండేపాటి మార్కండేయ చౌదరి, కాట్రగడ్డ రవీంద్ర, మైలు శ్రీనివాస్, దేవినేని శ్రీనివాసరావు, వేములపల్లి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తదేకం ఫౌండేషన్ కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - కాకినాడ : తదేకం ఫౌండేషన్ వారి సహకారంతో కరప గ్రామం కొత్తపేట ప్రాంతంలో జనసేన నాయకులు యాళ్ల సత్యనారాయణ స్వగృహంలో ఆయన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణా కేంద్రాన్ని జనసేన పార్టీ పిఏసి సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తదేకం ఫౌండేషన్ ప్రతినిధి చావ్వకుల సందీప్, జనసేన నాయకులు బోగిరెడ్డి కొండబాబు, పేకెటి ప్రసాద్, సైనవరపు శంకర్, పేపకాయల పవన్, బోగి రెడ్డి గంగాధర్, జిల్లెళ్ల ప్రసాద్, పేపకాయల వెంకటరమణ, బిరుద బాబు, నల్లే ప్రసన్న, బండారు మణికంఠ, నక్క అంజి మరియు జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

DLR COLLEGE PG COURSES
(Affiliated to Adikavi Nannaya University)
Gollala Mamidada, E.G.Dt.,(AP), Phone:0884-2319568
Website: www.dlrcollege.org

M.Sc.(Organic Chemistry) & M.Sc.(Analytical Chemistry)
UNFILLED/CATEGORY-B SEATS ADMISSIONS 2023-24

Few Unfilled/Management (Category-B) quota seats are available in both M.Sc.(Organic Chemistry) and M.Sc.(Analytical Chemistry) Courses. Eligible candidates may attend the institutional Spot Admissions in the college on or before 28-12-2023 with all original certificates & necessary fee.

Contact: 9573545333, 8790801999, 8247323234